ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1951 సం॥ ఎప్రిల్ 1-వ తేదీ ఆదివారము

2

ఆర్థికాభ్యుదయ పథకం

శ్రీ వి. వి. గిరి

'భారతదేశం తన భవిష్యత్తును తాను నిర్మించుకోవటానికి సర్వాధిపత్యాన్నీ కలిగివుంది. భారతదేశపు జనబాహుళ్యపు ప్రయోజనాల దృష్ట్యా యేరకం ఆరిక పథకాన్ని తయారుచేసుకున్నా దాన్లో ఇతర విదేశీయులెవ్వరి ప్రమేయమూ ఉండవక్కర్లేదు' అని అనుకోవటం పరిపాటి. మొదట కనుపడినట్టు భారతదేశం యిప్పుడు ఫెడరేషన్‌కాదు. రాష్ట్రాల అధికారాలు ఎంత వరకో, కేంద్రాధికారం యెంత వరకో విస్పష్టంగా నిర్ణయింపబడి వున్న రిపబ్లిక్‌గా అవతరించింది. అందుచేత యిప్పుడు సమగ్రమైన ఆర్థికపథకాన్ని తయారుచేసుకోటానికి యెలాంటి అభ్యంతరాలూ లేవు. అయితే, ప్లానింగు కమిషన్ కృషి విజయవంతం కావాలంటే, కొన్ని ముఖ్యమైన పరిస్థితులు యేర్పడుతుపివుంటుంది. (1) బలిష్ఠమైన ఆర్థిక పథకాన్ని అమలుజరపటానికి దేశంయొక్క ఆర్థికైక్యతమనిచ్చిన్న కొకుండా చూసుకోవాలి. ఈ పథకానికి సంబంధించినంతవరకూ, కేంద్రప్రభుత్వానికి విరాటంకమైనఅధికారాలుండాలి, ఆప్రభుత్వానికి ప్రజాబాహుళ్యం యొక్క ముద్దతు పుష్కలంగా వుండాలి. అవసరమైన అధికారాలు చేతిలో వుండాలి.

(2) ఆప్లాని గ్ కమిషన్‌ముందు సమగ్రమైన కార్యక్రమం వుండాలి.

అది పంచ వర్షప్రణాళిక కానివ్వండి దశ వర్ష ప్రణాళిక కానివ్వండి యేదైనా కానివ్వండి, సాధించ వలసిన ఆదర్శాలేమిటో విస్పష్టంగా ముందు తెలిపివుండాలి. ఏ నిర్మాణ కార్యాన్ని ముందు చేపట్టాలి అన్న విషయం నిర్ణీతంగా ఎదట వుండాలి. కమిషన్ సభ్యులలో ఒక్కొక్కరు ఒక్కొక్క కార్యక్రమానికి బాధ్యత వహించుతూ, సరియైన ఫలితాలు కలిగేలాగు కృషి చెయ్యాలి.

(3) ప్రధాన పరిశ్రమల విషయంలో దేశంలో ముడి పదార్థాలు లభించే పరిశ్రమలకు సంబంధించి వ తవరకు దేశాన్ని స్వయం పోషకం చేస్తూ, విదేశాలకు పోయే ధన ప్రవాహాన్ని అరికట్టాలి. తద్వారా దేశ లోని నిరుద్యోగ జనబాహుళ్యాని కంతకూ పని పాటలు చూపించాలి. దేశంలోని పారిశ్రామిక వ్యవసాయ ఉత్పత్తులకు సమన్వయం వుండేలాగు చూచుకోవాలి.

(4) ఆయా పరిశ్రమలను ఆయా ముడి పదార్థాలు లభించే ప్రదేశాలలో నిర్మాణం చేసి మితవ్యయంతో ఉత్పత్తులు జరిగేలా చూడాలి. తద్వారా విదేశాల పోటీని తట్టుకోవడమే గాక, వినిమయదారులకు కూడా త్వరలో ధరలు తగ్గిపోయేలాగా చెయ్యాలి.

(5) వినిమయావసరాలకు మించి పరస్పరం పోటీపడి ఉత్పత్తులు పెంచే పద్ధతిని అరికట్టి క్రమబద్ధం చెయ్యాలి. తద్వారా కార్మికుడికి తగిన ప్రతిఫలం ముట్టేలాగు చెయ్యాలి.

(6) దేశంలోవున్న సహజ సంపదలేమిటి, ఏ పరిశ్రమను యెక్కడ స్థాపించితే రాణించుతుంది అన్న విషయం తేల్చాలి.

(7) దేశానికి కావలసిన కీలక పరిశ్రమలేమిటి వేటిని ఎక్కడ స్థాపించాలి.

ప్రధాన పరిశ్రమలలోపం వల్లనే ఇటీవలి వరకూ దేశంయొక్క పారిశ్రామిక శక్తులన్నీ దెబ్బ తింటూన్నాయ్. అందుచేత ఈ కొరతను పీలైనంత త్వరలో, ముందు ధృష్టి చెయ్యాలి. ఇదువల్ల దేశంయొక్క పారిశ్రామికాభివృద్ధి త్వరితగతిని సాగటానికి పాదకాశం వున్నమాట అలా వుండగా యంత్రాలు వగైరా పారిశ్రామిక సాధన సంపత్తికి యితర దేశాలమీద ఆధారపడి వుండే భాగ్యనిత్యం తప్పుతుంది. దాంతో విదేశీ చలామణీల బాదరబందీకుంచి తప్పుకోవచ్చును. ఉదాహరణకు మోటారుకారులు, రైల్వే యింజన్లు వీటిరెంటి దిగుమతులమీద మనం ఖర్చుచేస్తున్నడబ్బు యింత తక్కువ. ఈ ధనాన్నంతా దేశంలోని కర్మాగారాలలోనూ కార్ఖానాలలోనూ పెట్టుబడిపెట్టి చేసుకుంటే, దేశానికి కావలసిన యంత్రాలను తయారు చేసుకోగలగటమే కాకుండా, విదేశాలకుకూడా యంత్రాలను ఎగుమతి చేయ గలుగుతాం.

భారత ప్రభుత్వంయొక్క పారిశ్రామిక విధానాన్ని ఈ ముఖ్య శీర్షికలలో మనం పరిశీలించవచ్చును. (1) ప్రధాన సూత్రాలు (2) పరిశ్రమల అభివృద్ధి (3) పెట్టుబడులు (4) ప్రభుత్వ ఆజమాయిషీ ఔక్యం, సహాయం (5) పరిశోధనాదికములు.

సంపూర్ణమైన ప్రజాస్వామికం సిద్ధించాలంటే, వ్యక్తిగతగా అందరూ తమ శక్తి సామర్థ్యాలను ప్రకటి చుకుని ఫలప్రద చేసుకోగల సావకాశ సర్వులకూ సమానమైన సావకాశాలూ జీవనస్థాయీ లభించాలి.

దేశంయొక్క ఆర్థిక స్వాతంత్ర్యానికీ యోగక్షేమాలకూ అవసరమైన ప్రధాన పరిశ్రమలను, భారీ పరిశ్రమలుగా నిర్వహించకతప్పదు. ప్లానింగ్ కమిటీని యేర్పరచాలన్న తీర్మానంలోనే యీ అభిప్రాయాలన్నీ విడమరచి ప్రతిపాది చబడి వున్నయ్. ఈకమిటీ, కీలక పరిశ్రమలనూ, మధ్యతరగతి పరిశ్రమలనూ, గృహపరిశ్రమలనూ పెంపొందించటానికిగాను కృషిచెయ్యాలని నిర్ణయించుకోవాలి. భారీ పరిశ్రమలు స్థాపించవలసిన స్థౌనికి వ్యవహారాలన్నీ తెల్సి ఆ పరిశ్రమలకు సంపూర్ణమైన రక్షణను కలుగచెయ్యాలి.

1931 సంవత్సరం, కరాచీ కాంగ్రెస్‌లో అంగీకరించబడిన ప్రాథమికహక్కుల తీర్మానంలోనే పరిశ్రమలకు సంబంధించిన కొన్ని ముఖ్యవిషయాలు పేర్కొనబడినవి. కీలక పరిశ్రమలనూ రైల్వేలనూ, జలమార్గాలనూ నౌకలు మొదలైన సరఫరా సౌకర్యాలనూ ప్రభుత్వం స్వయంగా నిర్వహించటమో, లేదా ప్రభుత్వ అజమాయిషీలో నిర్వహింపబడేలాగు చూడడమో జరగాలని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. ఈ సూచన కేవలం ప్రజా సౌకర్యాలకు అవసరమైన వ్యవహారాలకే కాక సుత్త వ్యాపారసంతిలోకి రాగల భారీ పరిశ్రమ లన్నిటికీ కూడా వర్తించుతుంది. ఇదుచేత ఇలాటి ప్రధానమైన పరిశ్రమల విషయంలో ప్రభుత్వం స్వతంత్రగా పెట్టుబడి పెట్టి నిర్వహించకపోయినా వాటిని క్రమబద్ధ చేసే యేర్పాటు చేయవలసి వుంటుంది.

మన ఆర్థికాభ్యుదయాని కంతకూ మూలధారములైన ప్రధాన పరిశ్రమలలో మొదటిది విద్యుచ్ఛక్తి, రెండవది, ఖనిజోత్పత్తి. మూడవది యంత్రనిర్మాణ పరిశ్రమ.

ఇదిఇలావుండగా ప్రజల నిత్యజీవితానికి అవసరమైన వాడక సరుకుల విషయంలో కూడా మనంతసుజాగ్రతలు తీసుకోవలసివుంటుంది. అయితే వీటిని చోటాపరిశ్రమలుగానూ గృహపరిశ్రమలుగానూ కూడా పెపుచేయవచ్చును. భారతదేశపు జనబాహుళ్యం యావత్తూ గ్రామీణప్రాంతాలలో నివసిస్తూ వున్నారు. కాని గృహపరిశ్రమలన్నిటినీ చ ఎవేయటంవల్ల గ్రామాలకు దారిద్ర్యం చుట్టుకున్నది. గ్రామందరిద్రతితలో వున్నదంటే దేశంయావత్తూ దారిద్ర్యంలో వున్నట్టే, గ్రామాలను పునరుజ్జీవింప చేయాలంటే గృహ పరిశ్రమలను పెంపొంది చటం అవసరం.

దేశంజనాభాలో నూటికి 75 మందివ్యవసాయ వృత్తిమీద ఆధారపడి బ్రతుకుతున్నారు. భారీ పరిశ్రమలను వృద్ధిచేసుకున్న పశ్చిమరాజ్యాలలోకూడా చోటాపరిశ్రమల అభివృద్ధిత్వరితగతిని సాగుతోంది. చాలా విజయవంతంగాకూడా సాగుతున్నాయి.

ప్రస్తుతం అసిత్వంలోవున్న చేతి పరిశ్రమల స్థితిగతులు పరిశీలించితే వాటికి ఈ దిగువ యీతి బాధలున్నట్టు కనుపించుతున్నయ్.

(1) ఈ పరిశ్రమలకు కావలసిన ముడి సరుకులు తేలికగా లభించకపోవటం.

(2) ఉత్పత్తులూ, తగినమార్గాలు కూచించటానికి సరియైన సమూహాలు కూచించడానికి అరితేరిన సలహాదారులు లేకపోవటం.

(3) పెట్టుబడి కొరత.

(4) తయారీ సరుకుల విక్రయానికి తగిన వాణిజ్య రంగాలు లేకపోవటం.

(5) గృహ పరిశ్రమలలో పనిజేసే కార్మికుని నిరక్షరాస్యత మార్పులను అంగీకరించలేని మూఢ విశ్వాసాలు.

పైలోపాలను సమర్థించుకు రావాలంటే ఈ దిగువ కార్యాచరణ అవసరం.

(1) గ్రామాన్ని ఒక సహకార వ్యవస్థగా మార్చి పెట్టుబడి లభించేలాగు చూడాలి. గుడి సరకులకొని పరిశ్రమలకు అందజేసే కార్యక్రమాన్ని తయారీ సరకును విక్రయించే కార్యక్రమాన్నీ ప్రభుత్వ పారిశ్రామిక స్వయంగా నిర్వహించాలి.

(2) చేటి పారిశ్రామిక పోటీలో గృహపరిశ్రమలు నిలవాలంటే సాంకేతిక విజ్ఞానాభివృద్ధి సహకార వ్యవస్థలూ యివి రెండే తలకాయగలవి.

(3) తయారీ సరుకుల అమ్మకానికి శాస్త్రీయపద్ధతిని వ్యాపారం సాగి చగల వ్యవస్థలుండాలి.

(4) ప్రదర్శనశాలలను యేర్పాటు చేసి యే యే సరుకులు యెక్కడెక్కడ దొరుకుతాయో చూసుకోవటానికి వినిమయదారుకు సదుపాయం కలిగించాలి. ఈ ప్రదర్శనశాలలను తాలూకా జిల్లా రాష్ట్ర కేంద్రాలలో నేగాక జాతీయ అంతరాతీయ వర్తక సరళిగల అన్ని ముఖ్య కేంద్రాల లోనూ యేర్పాటుచెయ్యాలి. తద్వారా మధ్యదళారీల ప్రమేయం లేకుండా వినిమయదారు సరాసరి ఉత్పత్తిదారులతో సన్నిహితుడు గావటానికి, జాతీయ అంతరాతీయ వ్యాపార సరళి పెంపొందటానికి ఆస్కారకలుగుతుంది.

ఈసందర్భంలో జపాను గృహపరిశ్రమల విషయం అవగతం చేసుకోవటం కొంత మంచిది. జపానులో, పశ్చిమరాజ్యాల పద్ధతినే భారీ పరిశ్రమల వ్యవహారమంతా నిర్వహింపబడుతున్నా ఉత్పత్తిలో అధిక భాగాన్ని గృహపరిశ్రమలే నిర్వహించుతున్నయ్.

1930 జనాభా లెక్కలను బట్టి చూస్తే జపానులోని ప్రజానీకంలో నూటికి 66 వంతులు పలుగురికి కార్మికులకు మించని చిన్నచిన్న గృహపరిశ్రమలలో పని చేసే వారని తేలుతుంది.

దుస్తులు కలప, కొయ్యసామాన్లూ, తిండి సరుకులు, ప్రత్తి సిల్కు సరుకులు, పింగాణీ, ఇనుప సామాన్లు, రబ్బరు సామాన్లు, గ్లాసు సెల్యులాయిడ్, అల్లిక సామాన్లూ, సైకిళ్ళు ఇమిటేషన్ రాళ్లు అటవస్తువులు, ఈ బాపతంతా గృహపరిశ్రమలలోనే సాగుతూ వుండేది. జపాను ఎగుమతులలో నూటికి 70 వంతులు ఈ గృహపరిశ్రమల ఉత్పత్తులే అయినట్టు అంచనా వేశారు.

ప్లానింగ్ కమిషన్ ఈ గృహపరిశ్రమలను విజయవంతగా సాగేలాగు చెయ్యాలనిఅఖిలపక్షం చినట్టయితే విద్యుచ్ఛక్తి పుష్కలంగా సర్వప్రాంతాలకూ అందేలా చూడాలి. హైడ్రో ఎలెక్ట్రికల్ నిర్మాణాల ద్వారా దేశ లో ఎక్కడెక్కడ చవకగా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసి, గ్రామగ్రామానికి అందజేయటానికి వీలుంటుందో అన్వేషించాలి. ఉదాహరణగా ప్రవహించే నదులనుంచి జపాను విద్యుచ్ఛక్తిని ఇనుమిక్కిలిగా తయారుచేసుకోగలిగింది. అలాంటి పథకం విజయవంతం కావటానికి భారతదేశములో పురింత వీలున్నది.

చిన్నకథ

సెలవునాటి జంజాటం

శ్రీ ఘట్టి కృష్ణమూర్తి

"కాఫీ తీసుకు రమ్మంటారా?"

"తొందరే ?"

"రోజూ ఈపాటికి తాగేస్తారుకదూ?"

"ఆదివారం కనక కాస్తతీరికగా కూర్చుని పుచ్చుకుందామని"

"బావుంది! ఆదివారంనాడు ఆకలి మందగిస్తుందా యేమి టి?

"బయట పనితొందర వుంటేకదా కడుపులో ఆకలి తొందర! వారం మొత్తంలో భగవద్రుడు ప్రసాదించిన కేలవురోజు ఇది ఒక్కటి. ఇంత మాత్రమేనా విశ్రాంతి దొరకకపోతే బ్రతకడం ఎంత కష్టం అనుకున్నావ్?"

"వంటయిం ల్లో ఆడదాని బ్రతుక తికష్టం అవునా?"

"కాదనేనువు వూరుకుంటావ్ కనకనా? అన్నట్టు "వటయిల్లు నాటిక వ్రాశావ్ కాబోలు! ఏమయింది దానిసంగతి?

"ఏ వీ కాలేదు. మా మహిళామండలి యానివర్సరీ రోజునఆడడానికి, ఏర్పాట్లన్నీ జరిగినయ్"

"నెప్పుడూ! అదృష్టం అంటే అలా వుండాలి. ఈ చదువులు ఎన్ని చదివితే ఏమి లాభం? అయితే యానివర్సరీ ఎప్పుడు?"

"పాపం! ఏమీ యెరగనట్లు మా ప్రోగ్రాం సేపర్లు మూడు రోజుల్నించీ డ్రాయిరమీద పడివున్నయ్!"

"మూడు రోజులైతేయేం ముప్పైరోజులైతేయేం? అంతా తీరిగా చూసినెప్పుడూ! పగలల్లా ఆఫీసులో పతిమతమై సాయంత్రం ఇంటికివచ్చి నాలుగు మెతుకులు నోట్లో వేసుకోగానే ఎక్కడలేని నిద్రా యీ దౌర్భాగ్య దామోదరణ్ణే ఆవహిస్తుదాయె, తూట్టలేదూ? నువు వంటయిల్లు సరుకుని తలుపు వేసుకు వచ్చేలోపల ఒక కునుకొయి లేస్తుంటిని, బయటికి పోతే సరేసరి.

ఇంగ్లెల్లారి కాఫీ తాగేసరికి ఎనిమిది కాసేపు అటూ ఇటూ మాలిగి అన్నం ముందుకువస్తే గడియారం నాగ్గన తొమ్మిదిన్నర కొడుతుంది. ముక్కా నోటా కొట్టుకుని బయలెరిపోతే అప్పటికే మేనేజరు రంకెలు ఇకానీ ప్రోగ్రాం చూసి యేడిచి చెప్పండు? అయినా ఏదో పందువాలీని నాచేనివేస్తేపోదూ?'

"అంత హైరాను పడతారెందుకు? నేను ఏవన్నానసీ"

"మరీ, ప్రోగ్రాం చూడలేదనే కోపం నామీద వేస్తావేం? ఏమీ ఎరగనట్టు?"

"నాకుమటుకు తీరికెక్కడిది? వంటా పెటూ అవగానే మా పనులతోనే సరిపోతుంది. మీరైతే ఆదివారం కదా అని హాయిగా కూర్చుంటారు. మాకు రోజూ సోమవారమేనాయె!"

"సరే-ఎలాగో అలా చెప్పావ్, సరిపోయింది. మా కేమన్నా అక్కడ ఆడుగుపెట్టే అవకాశం వున్నదా? లేక అందరూ ఏకమై మగపురుగునను విదిలించి కొడతారా?"

"మీకేమ త ఖర్మం? మగవాళ్ల కోసమే నాటకం ప్రాశాను"

"ఇవాళతో మీ నాటకం చూసిన మగవాళ్లందరికీ వంటచెయ్యటం నేర్పుతారన్న మాట?"

"నేర్పుకోవాల్సిన అవసరం వున్నదని గ్రహించితే చాలు

"గట్టిదెబ్బే కొడుతున్నావ్! కొంపతీసి ఆడవాళ్లు అ దరూ ఒక్కటే మాటం చేసుకు కూర్చోరుకదా? సరే జరిగేదేదో జరుగుతుంది. ఆకాఫీ ఇలా పడేసి వెళ్లి వంట చెయ్యి రాత్రికి నువు ఎలా మారిపోతావో?"

"ఏమిటి మీ హాస్యగాడి వేషాలన్నీ?'

"హాస్యంలేదు జోస్యం లేదు అలవాటు లేనివాడు నళ్యం పీల్చినట్లౌతోంది!"

"తలపట్టుకుని, తి దనాలు తొక్కకండి!

"మీ నాటకం చూస్తే నెత్తికి చేతులు రావనా? సరే నాయికా, నాయకుడు ఉంటారా?"

"ఉండకేమి? నాయకుడిచేతే స్టేజిమీద వంట చేయిస్తారు"

"అంట తెప్పాలాలు తోమించరూ?'

"అంతేనా?-పాయిలు కూడా అలికిస్తారు!"

"వాడు మర్నాటికి మన లోకంలో వుంటాడా?"

"మనలోకంలోనే, మనదగిరే వుంటాడు"

"వాడికి ఎంత యిచ్చినా ఋణం లేదు ఏమంటావ్?

"ఏవీ ఇవ్వరు, అందరూ వుచితంగానే వస్తారు"

"అయితే వాడిఖర్మం కాలిందన్నమాటే పాపం పండిందన్నమాటే!"

"ఏదీ కాలేదు మీ కెందుకు అంతగాభరా?'

"నాకేవు దిలే తోటివెధవకి తాటాకులు కడుతున్నారుకదా అని"

"తాటాకులూ లేవు డప్పులూలేవు ఊరికే రభస చేసుకుంటా రెందుకు? ఆ వేషంవేసేది నేనే—"

"అయిందీ? మనకొంపకే యెరు పెడుతున్నావన్నమాట? మరిక ఫీసుగతి?"

"భగవ తుడే చూస్తాడు

"నేజిమీద అన్న వ డించే ఆ నాయికా మణి ఎవరు?

"మన ప్రకాశరావు పెళ్లాం సత్యవతి"

"ఏవిటమ్మాయ్ ప్రకాశరావంటున్నావ్?

'అడుగో! అరుకుంటుండగా నేవచ్చాడు

"వచ్చాడ, వచ్చాడన్నమాట అదిరా బ్రదర్ మన ఇద్దరి కొంపలకీ ఎసరుపెడుతున్నాడు

మహానుభావు డెవడైనా వుంటే చూడు! హిమాలయాలకైనా సరే పడిపోదాం?"

"అక్కడికిపోయినా అయ్యగారుపోటల్లో కప్పులు మ్రోగుతూనే వుంటయ్"

"మరేవిటి గతి? ప్రస్తుతం మనకు పెద్ద చిక్కువచ్చి పడింది!

"సరే ఇవాళ ఆదివారమేకదా! కాలం కర్మం వక్రించకుండా వుంటే రేపటిమాట ఇదుగో ఈసుక్కాడుకాఫీ పోట్లోపోసుకో! ఆఁ ఇక బజారు బయల్దేరుదాం, పద!"

* * *

"శకునంకాలేదు రా బ్రదర్!"

"ఏ మెంచ్చింది?"

"చాలా ఘోరమే జరగబోతోంది"

"చంపకు! దారిపాడుగునా"

"ఇ కా నా లు గు అరుగులు ముదుకు వేస్తే వచ్చేమాటే ఖాయం. వాడు మనల్ని చంపేమాటే నిజం

"ఎవడు వాడు?"

"ఎవడంటా వేవి టి? అడుగో కేవలరావు గాడు 'రాకెట్' లా వచ్చిపడుతున్నాడు. వాడివంట నారాయణమూర్తి ఆకిల్లీ కొట్టుకు దు ఎవరితోనో బాతాఖానీ కొడుతూ ఆగాడు చూడు! వాడి కంటబడితే ఇవాళవదిలించుకోవటం మన శక్యంకాదు. వచ్చామన్నమాటే- ఆదివారంహాయిగా ఎ జాయ్ చెయ్యకుండా ఆ విధవతో యెందుకొచ్చిందికీ 'ఘర్షణలో'"

"రానీయరా! మనతోపాటు వాడూను"

"ఎన్నటికీ కాదు వాడితో తుణంమాటాడలేము"

"వాడితరహా అది మనం ఏంచేస్తాం?"

"అందుకనే ఇక్కణ్ణుంచి వెనక్కుతిగడం మంచిద టున్నాను

"చెప్పానుకాదు? వాడు ట్రంక్ జూనా పెట్టాడని?

"అంతేకాదు, ఈ విషయం లో వాడు చాలా చేడుగా ప్రవర్తిస్తాడు కూడా మనలాగా వాడు ఎన్నడూ విచారించలేదు"

"మనం ఇంటి దగ్గర ఎంత మంచిగా చెయ్యలేదు?"

"మనవన్నీ పట్టి శాలుక చిత్రమాటలు"

"అదుగో రథం కదిలింది ఇప్పుడు ఏం చెయ్యమంటారో చెప్పు!"

"మరోదారి పడదాం!"

"వాళ్ళఇట్లా ముదణ్ణించీ ఒక అభిప్రాయం జరిగించిపోయింది తెలుసా?"

"ఏమిటట?"

"ఆడది బయట అడుగు పెట్టకూడదు అని"

"అవున్లే-వాళ్ల నాన్న ఒకటి రెండుపొరులు వాణ్ణి అన్నాడుకూడా"

"ఆయన పరే ఎరి మూరెడు పొడుగు తుట్ట పెలిగించి అరుగుమీద కూర్చుని వచ్చే పోయే 'గర్ల్స్' ను చూసి, ఇప్ప వచ్చినట్లు మాట్లాడుతూఉంటాడ కావడానికి పెద్దవాడు అవకూడదు కానీ ఒక్కొక్కప్పుడు ఆయన నోటికి వాడూ పదూ ఉండదు'

"సరే ఇంకాయేం వీడికీ అవే పట్టుపడిన య్యన్నమాట?"

"పట్టుపడటమేకాదు ఆయన అని' తూచు పలే వీడు ఆచరణలోనే చూపెడుతున్నాడు"

"వాళ్ల వ్యక్తిగత విషయాలలో మనకు జోక్యం ఎందుకు గానీ మొన్నటి రోజున వాడు అలా ప్రవర్తించినప్పట్నుంచీ నాకు మహాచెడ్డ అసహ్యం వేస్తున్నది"

"పాపం వాడిపెళ్ళాం వచ్చిందే అనుకో! అందరితో కలిసి! అంతమాత్రానికి అక్కడే

(9-వ పేజీ చూడుడు)

స్టాలిన్‌గారి జకోస్లావేకియా

2

స్వాతంత్ర్యమంటే?

క్రమ్యూనిస్టులు "నంది" అంటే, "నంది" అనట మొక్కటే జకోస్లావేకియాలో ఈ నాడున్న స్వాతంత్ర్యం పార్టీపంథాను అనుసరించలేనివారు ఊపిరి విడిచి నోరెత్తటానికి వీల్లేదు. అల్లా టివారికి ఏ పత్రికలోనూ ఒక అంగుళం చోటు వుండదు. ఏదైనా పార్టీని గాని, కనీసం ఒక క్లబ్బునుగాని నెలకొల్పుకునే సావకాశంలేదు. రహస్యగా ఏ ఆప్తమిత్రుడితోనూ తన ఘోను వెళ్ళబోసుకోవలసిందే తప్ప, యేవేదికమీదనుంచీ ప్రసంగి చటానికి వీల్లేదు.

అలాంటి ఆప్తమిత్రులలో నాకు మెరెక్ ఒకడు. ఆయన నాతోపాటు ఉపాధ్యాయ వృత్తిలో వున్నవాడు. 1948 విప్లవానికి పూర్వమూ అటు తరువాతనూ కూడా నేను అనే పర్యాయములు ఆయనతో మాట్లాడాను.

ఒకప్పుడు ఆయన కమ్యూనిస్టుపార్టీకి ముద్దతుదారుగా వుండేవాడు. సాఫీక న్యాయం వగైరా విషయాల్లో చాలా ఔత్సుక్యం వున్న మనిషి. ఆ తరం ఆయన, తక్కిన అందరికీ మల్లేనే స్టాలినిజంయొక్క నిజరూపాన్ని తెలుసుకుని కంగారు పడాడు.

ఆయన స్వాతంత్ర్య ప్రియుడు. స్వాతంత్ర్యమనేదానికి యెక్కడా నావరూపాలు లేకుండా యెక్కడికక్కడ పీక నులిపివేయబడుతూండటంచూసి ఆయన విస్తుపోయాడు. "ఏవో కొన్ని మార్పులు రావాలని వాంఛవున్నవాణ్ణేగాని—నిరంతరం నామీద ఇలా కాపలాలు వేయటం నాకు చాలా చిరాగా వుంది. నేను యేరకం సార్వత్రాన్ని అభినందిస్తానో దేన్ని అభినందించకూడదో వాళ్లు నెలుతానంటారు. యిదెక్కడిఅఘాయిత్యం? ప్రతిదాన్లోకీ వాళ్లు యిలా రాజకీయాలను చొప్పించటం చాలా భయంకరం. అటూ పాప ఆ అమాయకుడు గోలబెట్టాడు.

కమ్యూనిస్టులు ప్రతివాళ్లనూ రాజకీయాల్లోకి లాగటంతో మెరెక్ మరింత బాధపడాడు. జాతి మొత్తంగా పాలకులకు పొవలసి వచ్చింది. ప్రభుత్వ లోవున్న ప్రతి ఉద్యోగీ మార్క్సిస్టు పాలాలు నేర్చుకోవాలి. నేర్చుకోకపోతే ఉద్యోగాలకు నీళ్లువదులుకోవలసి వస్తుంది.

ఈ మార్క్సిస్టు బోధనా తికగతులు

గుజ్జనగూళ్లు

రత్నసుందరి

శ్రీ సి. హెచ్. మోహన్‌రావు తెనాలి

పూర్వము మగధ రాజ్యాన్ని చారుధర్మ అనేరాజు పాలించేవాడు. అతనికి లేక లేక ఒకకూతురు పుట్టింది. ఆమెకు రత్నసుందరి అనేపేరు పెట్టారు ఆ అమ్మాయికి మూడేళ్ళు వయస్సు అప్పుడు రాజ్యమ్మ ఒక రత్నాలపండు చేయించి అందులోపల 'రత్నసుందరి' అనే అక్షరాలు చెక్కించి ఆమె మెడలో పెట్టింది. ఒకరోజున రత్నసుందరికి ఇలిక తెలుసు అనెను తురిఅతకలి ఉన్న వరికి పిడికాయకు తీసుకు వెళ్ళారు కాంతిపురం పడకమీద పోయాక ప్రమాద వశాత్తు ఆ పడక మునిగిపోయింది అందులో ఉన్న రత్నసుందరితప్ప మిగిలిన వాళ్ళంతా మునిగి చనిపోయారు ఆమె ఒక పెక్కపట్టుకుని కొట్టుకుపోయింది పోయి పోయి ఒకద్వీపకల్పానికి చేరింది అది కోయవాళ్ళ రాజ్యం కోయరాజు చాలా దుర్మార్గుడు కాని అతనిభార్య చాలామంచి సుగుణవతి సిళ్ళ కోపరం ఆపదికివచ్చిన ఆమె యీ అమ్మాయిని తీసుకు వెళ్ళి రాజు గారితో చెంపసాగింది కోయరాజుకు కనపడితే తంపేస్తాడని ఒక గుహలో ఉంచి జాగ్రత్తగా కాపాడసాగింది రోజూపాలూ, పండ్లు, తేనె యిచ్చిపోతూండేది

ఇట్లాఉండగా చారుధర్మ కూతురుకోసం చెరికి చెరికి దిగులుతో మంచమెక్కాడు తన తర్వాత రాజ్యాన్నే లేవాలెకదా! అని బాధపడుతూండేవాడు అతని భార్యకు ఒక తమ్ముడున్నాడు అతనికి విక్రమవర్మ అనే కుమారుడున్నాడు అతన్ని రాజ్యానికి రాజుగా చేయాలనుకుని అతన్ని పంపించమని శాసమదరికి కబురుపంపాడు అతను సరే నని కుమారుణ్ణి పంపుతున్నానని మళ్ళా వార్త పంపాడు

రత్నసుందరి తనంతట తనే పులిచర్మంతో దుస్తులు మొదలైనవి కుట్టుకునేది చేతిలో బాణములు, విల్లుపుచ్చుకుని వేటకుపోయేది అప్పుడప్పుడు పడికిపల్కి చేపలు పట్టేది ఒక రోజున అట్లాగే పడికివేళ్ళేసరికి ఒక పెద్ద తుంగ కొట్టుకువచ్చింది దానిమీద ఒక యువకుడు పడియున్నాడు అతను చాలా అందంగాఉన్నాడు అతనినిచూచి జాలితో తన భుజమునమీద వేసుకుని తనగుహకు తీసుకు వచ్చింది కొద్దిసేపటికి అతను కళ్ళువిప్పి చూశాడు రత్నసుందరి జరిగిన సంగతంతా అతనితో చెప్పింది అతన్ని కోయరాజుకు కనపడకుండా జాగ్రత్తగా కాపాడింది కొన్ని సంవత్సరాలు గడచిపోయినాయి.

ఒకరోజున విక్రముడు రత్నసుందరితోటి ఉన్న సుందరమైనదున్న పేరుచూసి అతను తన అత్తగారుకేనని గ్రహించాడు ఆ సంగతే ఆమెతో చెప్పాడు. అతను కోయరాజ్యం లోంచి వెళ్ళిపోదామని అన్నాడు రత్నసుందరి ఆ రోజు తనమంచెంచే తల్లితోనూ కోయరాజు గదిలోకి ప్రవేశించింది అక్కడ ఒక మంత్రదండాన్ని చూచి తల్లితో 'అమ్మా! ఇదేతల్లి ఇట్లాఉన్నదేం?' అని అడిగింది కోయరాణి 'అమ్మా! అది మంత్రదండం కాని పరోపయోగపరచ మనం ఇచ్చుపచ్చినట్లు కూరవచ్చునని చెప్పింది తల్లిలేని సమయం చూచి ఆ మంత్రదండాన్ని కౌశేసింది రత్నసుందరి ఆ మంత్రదండాన్ని విక్రముడికిచ్చింది కోయరాణిదగ్గిరి 'అమ్మా! నేను యువాళ్ళికి కారు వెళ్ళాను ఒక ఒంటెను యియ్యమ్మా! అంది రాణి పరేశనని ఒక ఒంటె నిచ్చింది

ఆరాత్రి రత్నసుందరి విక్రముడు ఒంటె మీదెక్కి మంత్రదండాన్ని చేతపట్టుకుని తమ రాజ్యానికి బయలుదేరారు ఆ సంగతి గ్రహించి కోయరాజు వార్ని వెంబడించాడు అసంగతి గ్రహించి విక్రముడు మంత్రదండం పోయాంతో తానొక ముసలమ్మగాను రత్నసుందరి బోటిగాను ఒంటె ఒక చెరువుగాను మారిపోయారు ఇంతలో కోయరాజు వచ్చి 'ముసలమ్మా! తత్రోవన ఒక యువకుడు యువతిరెండు ఒంటెమీదవచ్చారా? అనిఅడిగాడు అను లమ్మ 'నాయనా! ఇటు దక్షిణం నీవు చెప్పిన వాళ్లు ఇప్పుడే వెళ్ళారు అని చెప్పింది ఎరేనని కోయరాజు ముసలమ్మ చెప్పిన దిక్కునే వెళ్ళాడు మంత్రదండం వలన అంతా యథారూపం పొంది మగధరాజ్య చేరుకున్నారు ఇంక అతిల్లి దంగ్రుల ఆందానికి పట్టపగ్గాలేవు విక్రమరత్నసుందరీలకు వైభవంగా వివాహంచేసి తన రాజ్య విక్రముడికి పట్టంకట్టాడు దాగవర్మ వారిదరు శాశ్వతాన దాన్ని పాదారు ఆరోజున వారంతా ఆనందాబ్ధిలోలలాడారు

పాలసుగంధితైలం

నవామేనామాయిలు మెహాపొడరు మన్మథ మరుమల్లి వర్మవ్యాధుల కుపు మలబద్ధము కళ్లనొప్పులు మొదలగు వ్యాధులకు బాధించు అలో అద్భుతమైనది 2 డబ్బీలు రాలను. 20 తులముల డబ్బీ రు 2 0 0 పోస్టేజి ఎక్స్‌ట్రాకము

పి సి ఏ అండ్ కంపెనీ,
అమృతేశ్వర నగరం పెరిగేడి (వెస్టుగోదావరి జిల్లా)

సెలవునాటి జంజాటం

(7 వ పేజి తరువాయి)

చీకట్లు కెయ్యాలా? కుంగుడిలో తిరిగే కెథవ అంత కోటిలోందర యిందుకు?"

"అన్నట్టు, ఇవాళ-శ్రీకరటరీ ఉత్సవ్యాపంలో పీడి ప్రస్తావనకూడా వస్తుందనుకుంటాం"

"కాదుమరీ! వాళ్ళసంఘం యెదుట వాళ్ళకి మనవను కొచ్చేటట్టు ప్రతిరించాడు!"

"నాటకం ప్రారంభించబోయే ముందు అవిడ పెదతెల్పర్, మంచేస్తుందటగా?"

"అంతటితో పూరుకుంటే బయమేం తన అభిప్రాయాలన్నీ 'డిక్టేట్' చేసి, నాటకం వ్రాయించి చూయించిడపేరు పెట్టిందిరా"

"నువ్వు తదివాడన్నమాట!?"

"నేను అరాత్రే చదివాను కాని, ఆవేళనికి తగిన అనుభవం కనపడేవరకు"

"అయితే ఏమాకుందంటావ్?"

"రసగంమీదకు వచ్చి 'సక్సెస్ అవటం కష్టం"

"శేకరరావు నాటకానికి రాడూ?"

"రావచ్చు, వాడిపెళ్ళాం రాదు-"

"ఇంకా యెంతిమంది ఇలా చంపుదామని? నాకు ఓపిక లేదు పోతాం! లోపలికి చొరబడు! మ్యూటినీకన్నా బోజాం!"

* * *

"పరేగాని ఎంతమందికి పంటపేరా నోరెప్పు!"

"ఎంతమంది వున్నారు మనింట్లో?"

"ప్రకాశరావ్ ఇవాళ ఇక్కడే తిష్ఠవేస్తున్నాడు"

"ఇక్కడవుంటాడా? వాళ్ళయింటికి అతనుండి చుట్టాలు కస్తేనూ?" "వాడి ప్రారబ్ధ అది-ఏంచెయ్యమంటావ్? నలుగురు ఇంట్లో భోజనంచేస్తుంటే మాకి ఏడవకేదు'

"మీమాటలూ మరీ విచిత్రం! కూకలేసి ఇంటికి పంపండి!"

"వాడువెళ్లడు ఇప్పుడు ఆ అన్నంఎట్టాగూ సరిపోదు మరో అత్తెదను పడెయ్యి!

చూస్తావేం వుంటావా లేదా! వాడు కదలడు అన్నట్టు పనులన్నీ తొందరగా ముగించుకుని నువ్వు వెళ్లిపోవాలి కావున్ను ఏపిరి అవకుండావుంటే అసలు ఎంగతి చెబుతా వాడు ఇవాళ సేమ్యాపాయసం తినాలనుకున్నాడట చెప్పా ఇంటిదగ్గర ఎలాగూ వండకు పొద్దు పొద్దుంచి లోలోపల మునపడి చస్తున్నాడు బజారు వెళ్ళేసరికి నాతో బయటపెట్టడు పాట్లం కొనుక్కు ఏడిపమన్నాను తీడిపప్పు కిస్‌మిస్ పరంజామంతా కొనితెచ్చాడు ఇవిగో! అన్నీ నీముందర పెడుతున్నా వస్తూ వస్తూ పాలు తీసుకువస్తావని హోటల్లో చొరబడ్డాడు పరేశా! కాపేపు పాపిల్లో విక్రాంతితీసుకోటానా అడుగో సిద్ధం తిండి అంటే ఎంత యాత అనుకున్నావ్?"

"మాశాకమ్మా ఏమంటున్నాడో? 'స్టార్చుకు' లాక్కుపోయినాచేత అన్నీ కొనిపించింది పీడు, ఇప్పుడు నన్ను పట్టి తిండిపోతు కింద జమ కడుతున్నాడు"

"ఇదరూ ఇద్దరే తోడిదొంగలు - అవునుగాని ప్రకాశరావ్! ఇంటికి అంతమంది బంధువులువస్తే నువ్వు వెళ్ళకపోతే సత్యవతి ఏమనుకు టుంది?"

"ఏమీ అనుకోదు తొందరగా పరమ్మన్నాంకాదిద్దూ! పన్నెండున్నర అవుతోంది అయినా పీడుఇంకా జ్ఞాపకంఉండి ఏడిశాడంటావా? అసలే ఆవిడ మతి మరుపు మనిషి"

"మీరసేది మరీ కాసుంది ఏమన్నా వల్లపూసా, ఎక్కడో జారవిడిచా మనుకోదాపో? ఇంతి మనిషినీ ఎలా మర్చి పోతుం దండీ?" "మర్చిపోవాలంటే ఒద్దూ పాడుగూ ఎంతవున్నా నిమ్మళ్ళోయిజనమే

"అయినా నువ్వు ఆలోచించి చూడవయ్యా!"

"మీరు ఇదరూ కలిసి పెద్దచిక్కే తెచ్చి పెట్టారు? అయితే నేను ఇటికి వెళ్ళిపోతున్నాను"

"నిన్ను వెతుక్కుంటూ మీ యావిడే వస్తోందిరా! పరే ఆవిడ గారికి స్వాగతం పలుకు!"

"అన్నిటికీ మీరు వున్నారుగా!"

"అయితే ముందుగా మాట్లాడేవంతు నాదే నన్న మాట? ఏమమ్మోయ్ 'సత్యాదేవి గారూ! మీ ఆయనకోసం అంతా వెగపెట్టుకుంటే ఎలాగంట? క్షేమంగానే వున్నాడు ఈ పూట మా యింట్లో భోజనంచేసి వస్తాడు వచ్చినదానినువ్వు ఆకలితో తిరిగి వెళ్ళటం బాగుండదు మా యింట్లో సేమ్యా పాయసం కూడా అదీ మీ ఆయనకే మనుసయింది"

"మీ మాటలు నాకేమీ అరం కావటం లేదండీ!"

"ఇంటికొచ్చి అరగంటయిందమ్మా! ఈ వరసని మొదలెట్టారు ఇద్దరూను"

"అందరూ కనిపెట్టుకు కూర్చున్నారు పది గంటలకి తిరిగి వస్తానని ఇంతసేపా ఇక్కడ వుండడం?"

"పశ్నేం కెయ్యమంటావ్ మ్యూటినీకి పోదాం రమ్మని పీడు నా ప్రాణం తీశాడు"

"ఒకళ్ళకంటె ఒకళ్లు—"

"పరే వెళ్ళరా ఎక్కు! సత్యాదేవిగారికి ఆగ్రహంవస్తే "

"ఇదేమిటమ్మా అయన్ను వెళ్ళమంటారేం?"

"ఇహోహో, మనంకూడా ఇవాళ పిల్లింటికి వండి! భోజనానికి"

"మనమా?"

"అవును సత్యవతి ప్రొద్దుటే పిలిచి వెళ్ళింది"

"పీడికి తెలియకుండానే?"

"ఆయన బజారు వెడుతున్నానని నాతో చెప్పనేలేదు"

ఇదేమిటిరా!"

ఏమోరా"

వాడికి తెలియకుండా పిల్చావుకనుక ఇది చెల్లదు ఆ దుకని మృత్యుకూడాఇక్కడే భోజనంచేసి మరీవెళ్ళు! భా వుందిలా నా తీర్పు?"

"అవిడ ఏమిటో చెప్పాలనుకుంటోందిరా!"

"నేను ఇంట్లో వటచెయ్య లేదండీ!

"అయితే ఏంచెయ్య మంటావే?"

"పదండి! భోజనానికి"

"పమ్మెం కట్టారు నా బ్రదర్! మనమీద పమ్మెం కట్టారు"

"తప్పాలూ ఇతన్నీ ఏమిటి అక్కయ్యా!"

"ఇకపోతే పేమ్యాపాయసం వండి పెట్టాలటమ్మా మీ ఆయనకు"

"వెళ్లక తప్పదుటరా?"

"నాకూ అలాగే అనిపిస్తోందిరా!"

* * *

"ఆవునోయ్ వేణూ! మీ యావిడ నాటకం వ్రాసిందని ఒక్క నాకే నా చెప్పావ్ కాదు ఇంజాక శేకరరావు చెప్పే వరకు నాకు తెలియదు డి సరోజిని ఎవరోయ్ అని తీరా పగలగొట్టుకున్నాను

"మరి కాసేపు వాడి వెంటబడితే మిగతా విషయాలన్నీ చెప్పేవాడు"

"వాడితో మాటాడటం నాకు అసహ్యమోయ్!"

"అ ఖర్మం నీకూ పట్టి దీ?"

"ఇంకా ఏదో మాటాడాలను కున్నాడు ప్రకాశరావు మీ శాపమరిదేనా? అన్నాడు అవుపన్నాను ఏదో జ్ఞాపకం వచ్చినవాడిలా వరాల్ల మరో పండు లోకి దూసుకున్నాడు

"వాడు అదోరకం మనిషిలే"

"ఉక్కుమనిషయ్యా బావా! ఉక్కుమనిషి!"

"వాడి మొహం ఏ పనీ పాటా చెయ్యకుండా జరుగుతు న్నన్నాళ్లు ఇలాగే వుంటారు నూతిలో కప్పల్లాగ"

వాడికి మంత ఖర్మమయ్యాయ్ పలకైయకరాల కుక్షిత్రమైన పాలం తారెలనాటి నిచి వస్తున్న పెదలో గిలి, ఒక్కగా నొక్క వారస ఇదరు పెళ్లెర్లకి పెళ్లియయ్ తల్లీ, తండ్రీ బావున్నారు ఈ నాటికి బాధ్యతే ఆసేది ఎరగడు"

"మనవ్వు ఆసేది మరీ బాగుందోయ్ ప్రకాశరావ్! మాటాడటంలో కూడా బాధ్యత యెరుక్కుండా వుంటే ఎలాగ?"

"ఆ మనకి కావాలి బాధ్యతలు మ ర్యాదలూను, వాడికేం బంగారిపు పిచ్చుక — అప్పుడే వాలు గు అయిపోయింది అందరూ మ స్తాబయి 'రడీగా వున్నారు మనం ఇలాగే ఆఘోరిస్తున్నాం పదండియ్యా పదండి! ఏ మూలలో చెరుకు దాం!"

"ఇంటికి వెడితే తాళం చెవితీసుకు వెళ్లండి!

"నువు రావన్న మాట?"

"రాత్రికి కూడా మీరు ఇక్కడే!"

"ఇది మరీ బావుంది అసలు రాత్రికే పిల్లాళ్ళింది మధ్యాహ్నం భోజనాలు పట్టి దండుగ ఏమంటారండీ బావగారూ?

"సేమ్యా లడ్డూల్ దండుగే - పదండి పోదాం!

* * *

"'సక్సెస్ అయి దిరా ప్రకాశరావ్!"

"బాగా అయింది

"బావగారు మాట్లాడేరేం?"

"ఆ ఏమీ లేదు-రేపు మంచెత్తింది ఇప్పుడే క్రమంగా లేదు మీంటున్నట్టున్నారు

"అంతేలే వారు ఎమ్మెదయులు రసాస్వాదనే వారికి ప్రభావం విమర్శించ మనడం మనజే తప్పు"

"ఇద్దరూ మంచి ఘటనలే నోయ్! పార్టులో వన్ను మార్చేపెట్టి, ఇట్టే తిరిగి వస్తామని వెళ్లారు కదూ?"

"రాబటానికేం వచ్చాము నువు అక్కడ్నించి ఉడాయించితే మాకెలా కనబడతావ్?"

"పోనీ నాటకం దగ్గిరైనా కలుసుకున్నారా?

"వేలకొలది జన కిటకిట్లాడి పోతు శే 'సైక్ లు ప్రోగి పోతుంటే నువు కనబడొచ్చావ్! ఏ మూలనో నిల్చుని ఆ కాలుగు మాటలూ విని చక్కాబడవచ్చాము"

"ఇంతికి పక్సెస్ అయిందంటావా?

"అమాట నేనేం చెప్పగలోయ్! ఒకరి పెళ్లాం నాయకుడు, ఒకరి పెళ్లాం నాయికౌను"

"ఇదా నీతీర్పు? కాగా నేవుంది"

"అయితే మా కేమిబావుల్లేదు"

"ఒకటేమటుకు బాగు దిరా, శ్రకటరీగారి ప్రారంభోపన్యాసం"

"అందులో శేకరరావుగాణ్ణే కడిగేయడమరీబాగుంది!"

"దీనివల్ల ఆవిడగారు మంచి పలుకుబడి సంపాదించిందిలే"

"పరేగానీ సగంలో శ్రకటరీ ది చేశారెందుకడీ బావగారూ? మీరు గ్రీన్‌రూమ్‌కు చాలాదగ్గిరగా వున్నట్టున్నారు?"

"వినిపించాల్సిన రికార్డులు మిగిలిపోయాయిరా!"

"అదికాదు ఉడవోయ్, బావగారు ఏదో చెప్పాలనుకుటున్నారు"

అయితే సెలవివ్వండి మహాత్మా"

"వాళ్ళకి ఏదో అసౌకర్యం కలిగివుంటుంది సాధారణంగా నాటకాల్లో ఇది పరిపాటేగా!

"ఆమాట శ్రకటరీగారే చెప్పుకున్నది"

"నాకూ అదే తోస్తు ది అమ్మాయివాళ్లూ ఇంకాకాలేదే!"

"వస్తారు - బయటకి చ్చేపరికి ఎన్ని? అభినందనలు!"

"మెడిలో కనే పూలదండలకి లెఖ్ఖా పత్రం వుండదు"

"అదట్లా ఉంచండి! కుర్చీల్లో కూర్చున్న పెదల్లో ఏదో గుసగుసలు ప్రారంభమయినయి కొందరు పెదవి విరిచి తెల్లపోయారుకూడా నాను అదేమి? ఆలకిందరా?"

"వారికి ఇవన్నీ పట్టవు లేరా!"

"డైలాగ్ అద్భుతంగ వుందిరా,"

"పేరుగులు కర్షించిపట్టుందంటే వస్తుమ్ల!

"అమ్మయ్యా! ఇప్పటికి విముక్తిలభించి దిరా పిళ్ళకి!"

"సత్యవతి! ఇ తిసేపు వున్నా లేదమ్మా? పరోజనీ!"

"ఉండవయ్యా నీఇల్లు బంగారంగానూ! వాళ్ళప్రాణం కొత్తపుదుటపడినీ! ఇదేమన్నా కృవహారం అనుకున్నారా? కుక్కకు మూ 3గా మాట్లాడి తిరిగివాకటానికి!"

"నాటకమంటే నాటకం"

"నా గాటకమన్నా కాదురా!"

"కొంగలు కొరలతో పనేవుంది? ఇది పంటకం లే!"

"మనపెద్దలు చెప్పనేచెప్పారు "చేతులు కాలినాక ఆకులుపట్టుకుంటే లాభం లేదని"

"వంటకం నాటకంలో ప్రదర్శిస్తానని వాళ్ళకు కూడా తెల్పుకోబోలు?"

"వాళ్ళు త్రికాలవేదులురా!"

"అదేవిలమ్మా సత్యవతీ! చేతికి కట్టు కట్టావే?"

"చెప్పానుకాదయ్యా ఇదీఒక నాటకమే!"

"ప్రకాశరావ్! ప్రతివిషయంలో వేళాకోళమేనా?"

"చిత్తం తమచేయి చూపించండి!"

"ఇదంతా ముదురుపాకం కాదురా!"

"పిల్లెళ్ళకడ కూతుర్నారమ్మా అక్కయ్యా?"

"ఏమూల కాగున్నారో!"

"ఎట్టాగైనా 'నాయకుడు' అనిపించాకమ్మా!

"రసగంమీదకి వచ్చి తరువాత ఎలాకుంపటి వలిగించాలా? అని సంకటం"

"రిహార్సల్ తోపాటు ఈ ట్రైనింగ్ కూడా అయిపోతే బాగుండేది"

"అదికాదురా, తుమ్పాదులూ తుట్టించేవే కదాఅని దానికికూడా అంతిమంగానూ ఎందుకనుకున్నారేమో"

"ఇదేమిటమ్మా పిల్లు ఇలా మాట్లాడతారా?"

"వాళ్లు అంతేలే అన్నయ్యా!"

"బావగారు ఎక్కడో కూర్చుని విక్రపోలు తుంటారు!"

"చివరకు కుంపటి ఎలా అంటించారు

"కిరసనాయిలుతోనా? కొబ్బరి పీచుతోనా?

"ఆహా! నాయకుడు కొబ్బరి పీచుతో అంటించితే అరిపోయింది అంటేనమ్మా?

"కానియ్యండి!"

"నాయిక పిడకమీద కిరసనాయిలుపోసి చేత్తో పట్టుకు అంటించిందండీ! అదిచేసిన పొరపాటు-"

"నాయకుడు, కుంపటికూడా అంటించాక్షి పెట్టి ఇవ్వలేని చవట అనుకుని వుంటుంది"

"అ తే అవేళ వచ్చివుంటుం దిలే"

"కిరసనాయిలు ఒక్కసారి భగ్గుమని రుని వ్రేళ్లని ముద్దు పెటుకుని వుంటుంది"

"నాకు తెలివిగల వాడుకమక వెంటనే కర్రకా దించేశాడు"

"ఒక 'జాంబ్' డబ్బాఅయినా వెంట తీసుకువెడితే బాగుండేది కదా!"

మే కొనుక్కు వచ్చాములే అక్కట్లువిప్పి వరసని పట్టిండండి!"

"ఏమైనా తూటా అన్నం కలిపి కోళ్లకు పెటక తప్పదు"

"ఫలహార తో పూరకు టా రేమోలే"

"రెపణ్ణించి మనం చేతులు కాల్చుకోకనూ తప్పదు

"చేతులారా చేసుకున్న దానికి ఫలితం"

"ఇంతవరకు అంతరమూ ధన్యలమే "

"ఇదేనా భరతవాక్యం భోజనానికిలేవండి బావగారూ!"

"అదివారం అనందంగానే గడిచిపోయిందిరా!"

"భలేవాళ్ళయ్యా! మొత్తానికి! నడండమ్మా సత్యవతీ పరోజనీ!"

భారతవిమానశాఖ

ఏప్రియల్ 1వ తేదీ వార్షికోత్సవం

సందేశములు

భారతవిమానబలం కష్టనష్టాలలో చిన్న బేలయినా, వైమానికుల సేర్పు పట్టుదలలకు, పౌరవిద్యాపాలకుల ఈ అనతికాలంలో చేసి అదివిశిష్టమైన స్థానాన్ని పేరును పొందగల్గింది అని రాష్ట్రపతి రాజేంద్రబాబు భారత విమానబల అసాధారణ వార్షికోత్సవాలపర్వాన్ని పురస్కరించుకొని, అన్ని తరగతుల ఉద్యోగులను ఉద్దేశించి ఒక సందేశం అందించారు.

రాష్ట్రపతితోపాటు ఎయిర్ మార్షల్ రోనాల్డ్ చాప్‌మన్ రక్షణమంత్రి సర్దార్ బలదేవ్ సింగ్ లంగూడా తమతమ సందేశాలను అందజేశారు రాష్ట్రపతికి రక్షణమంత్రికి విమానబలసేవాని ఎయిర్ మార్షల్ చాప్‌మన్ తన ఉద్యోగులు అందరితరఫున కృతజ్ఞతను తెల్పుతూ సమాధానాలు పంపారు

రాష్ట్రపతి తన సందేశంలో విమానబల సేవాని అధ్వర్యంలో ఈ ఉద్యోగులంతా జాగ్రత్తగా పనిచేస్తూ, భారతదేశానికి ఇంతో ధికమైన సేవచేయవలసివున్నదని ఉద్ఘాటించారు.

రక్షణమంత్రి సర్దార్ బలదేవ్ సింగ్ తన సందేశంలో గత వార్షికానికి ఇప్పటికి విమానబలంలో చేసిన అభివృద్ధిని వివరించి అస్సాం భూకంపం సందర్భంలో మన విమానబలం చేసినసేవను, చూపిన నేర్పరితనాన్ని ఉగ్గడించారు.

ఈఆవసరాన్ని పురస్కరించుకొని విమానబలసేవాని ఎయిర్ మార్షల్ చాప్‌మన్ ఆర్డర్ ఆఫ్ డి జారీచేసారు అందులో ఆయన విమానబలం ఇ తేగా అభివృద్ధిని చూపినందుకు ప్రశంసిస్తూ, వైమానికుల శక్తి సామర్థ్యాలు పెంపొందాయన్నారు.అస్సాం లో భూకంపబాధానివారణ కార్యక్రమాలు, రిపబ్లిక్ దినోత్సవంనాటి ప్రదర్శనాలు పేర్కొని ఇదంతాగూడి ఉద్యోగులయ్య, వైమానికులయ్య ఉత్సాహాన్ని, సేవాశక్తిని నిరూపిస్తున్నది ఈ రోజున మీ అందరికీ అభినందనలు అందజేస్తున్నాను ఈ విధంగా మీరు ఇండియాకు ఇంకా ఇంతోధికంగా సేవ చేయగలరని ఆశిస్తున్నాను అన్నారు

సమస్థితి అవసరం

(గ్రూప్‌కెప్టెన్ హెచ్ ఎన్ భట్టర్జీ)

మనం రక్షణ నిమిత్తం పెట్టేఖర్చు అంతా గూడా దురాక్రమణ దారులవైపువారిని ఖదరులో వుంచడానికే పెడుతున్నాము ఇట్లా వారిని ఖదరు ఎరిగా వుంగలవి బాల్లో కల్లా బలం ఈ అణ్వస్త్రయుగంలో విమానబలం అందుబల్ల దేశరక్షణ పైన్యాలలో అతి ముఖ్యమైంది విమానపైన్యం అని చేరే చెప్పక్కరలేదు

అయితే ఈ విమానబలం వున్నదంటే వున్న దనుకోవడంగాక, సమస్థితిలో వుండాలి సమస్థితిలో ఉండటం అంటే అవులలో అన్ని అంగాలు విషమముగాగాక, సమానబలం, సమానశక్తి, గలవై వుండాలి ఇట్టి సమాన విమానబలంలో ముఖ్యాంగాలు ఇవి (1) బాంబర బలం, (2) పైటరుబలం, (3) రవాణావిమానాలు, (4) ఛాయా సమాచారగ్రహణ సమర్థములైన విమానాలు, (5) శత్రువ్యూహాన్ని విశ్వేదన సమర్థమైన కీలక విమానబలం దీన్ని వైమానిక ప్రతిభావలో టాక్టికల్ బలం అంటారు. (6) స్వీయ జాతీ బలరక్షణ, శత్రు జాతీబలభక్షణ దక్షమైన విమానబలం ఈ రకమైన బలాన్ని మేరిటైమ్ విమానబలం ఆ టారు ఇన్నీ ఒన గూడి నప్పుడే విమానబలం సమస్థితిలో వున్నదని ఎంచుకుంటుంది

ఆయా విమానబలం ఎట్టిదైనా ఆ బలం నిర్వహించవలసిన విధులు ఇవి శత్రుదేశాల గర్భప్రదేశాలలోవున్న స్థావరాలమీద ఇవి డాడి జరపాలి రణరంగంలో శత్రుసైన్యాలను జాపంచేస్తూ, పృష్ఠభాగంలోవున్న అతిసైన్యాలు ఎదురూపనికాకుండావుండేటటు చూస్తూవుండాలి శత్రువులమీద్రిష సమాచారాన్ని ఎప్పటికప్పుడు గ్రహించి సేకరించి, తీసుకరావడంగూడా ఇప్పుడు విమానాబలం పనిగా పరిణమిస్తున్నది ఇవన్నీ గాక, పేనల ఆయుధాలను చేరవేయడం స్వీయపౌరశాలకు శత్రువులవల్ల దెబ్బతగుండా రక్షించుకుంటూ వుండట స్వీయరక్షణ మార్గాల సంరక్షణ, శత్రువుల రవాణామార్గాలను తిరాకరించడం చెయ్యడం ఇవన్నీ, గూడా విమానబలం నిర్వహించవలసిన పనులే అయి వున్నాయి కానురాను పదాతులకు అండగా పనిచేయడం నౌకాబలాలకు రక్షణ ఇవ్వడం శత్రువౌకాలను విధ్వంసించడ ఇవి గూడా తూబలం భుజస్కంధాలమీద పేపడ్డాయి.

పోతే శత్రువుల గర్భదేశాల్లోకిపోయి ఆశత్రువుముందుకుదూకకుండామాడగల్గి దిచూడ వలసింది బాంబరుబలం పైటరుబలం స్వీయ రక్షణకు పనికివస్తుందిగాని ముందుకుదూకి విజృంభించే దుకు పనికిరాదు అందువల్ల విమానబలంలో ఎన్ని బాంబర్లు వుంటే ఆ బలంయొక్క శత్రుమర్దన ప్రాభవం అంత ఎక్కువగా వుంటు ది మరి పైటర్లు ఎందుకు పనికివస్తాయంటే ఈ బాంబర్లకు కాపుగా వుండటానికి, దేశ లోని వివిధ కీలకస్థావరాలను రక్షించడానికి పనికివస్తూ వుంటాయి ఇక ఈ పైటరుబలం సరిగ్గా పనిచేయడానికి అప్రమత్తత, ధ్వనికంటేలు సుష్ఠువయిన రవాణామార్గాలు అవసరం

ఇవి పైన్యాలను, సాధనాలను ఒకచోట నుండి మరోచోటికి త్వరగా తీసుకుపోవడానికి అంతగా తిగిపు డవు అందువల్ల తూపవివి నిర్వహించడానికి విమానబలంలో వేరే అంగం వుండాలి ఆ అంగాన్నే రవాణా అంగం అంటారు ఇక నేలమీదగాని, సముద్ర మీదగాని, ఆకాశంలో గాని యుద్ధం సాగి చాలంటే శత్రువుతుప బంధించిన సర్వ విషయాలు తెలిసికోవడం అవసరం ఈ పనిని ఫొటోగ్రాఫిక్ కెమెరాలాన్ను విమానబలం నిర్వహిస్తుంది మేరిటైమ్ విమానబలం నౌకలను పరంరక్షించడానికి శత్రువైనవి ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి ఉపయోగపడుతుంది ఈ కాలంలో ఏ నౌకాబలానికి ఆ నౌకాబలం తోలూకు విమానాలు వుంటున్నాయి, ఈ మేరిటైమ్ విమానబలం ప్రాముఖ్యం హెచ్చుతున్నదే గాని తగడ లేదు

టాక్టికల్ విమానబలంయొక్క ముఖ్యమైన కర్తవ్యం పదాతిబలానికి అండగా పనిచేయడమే గత ప్రపంచ సంగ్రామంలో ఈ టాక్టికల్ బలంయొక్క ప్రాముఖ్యం బాగా గుర్తించబడింది ఇట్టి బలమేగనుక లేకపోతే, గత ప్రపంచ సంగ్రామంలో విజయం సాధించడం అన్నది అసాధ్యంకాకపోయినా చాలా కష్టమైన వ్యవహారగా పరిణమి చేదని జనరల్ బిజన్‌హోవర్ అగోరించాడు అందువల్ల ఈ టాక్టికల్ బలాన్ని ఇప్పుడు తక్కిన విమానబలాంగములతో సంబంధంలేకుండా ప్రత్యేకంగా ఒక విశిష్టబలంగా తయారుచేయడం జరుగుతున్నది ఇందులో అన్నిరకాల విమానాలు వుంటాయి అన్నీ పనులు చేస్తాయి

అయితే, ఈవిధంగా విమానబలాన్ని ఎంత బ్రహ్మాండమైన దానిని సృష్టించుకున్నామని చూసుకుంటే సరిపోదు. బలం ఎంత బ్రహ్మాండమైనదయినా దాని పనివాడితనం గూడా అదుకు తగినట్లు వుండాలి లేకపోతే కొండంత సుమ్మడికాయ కొడవలికి లోకువైపోయినట్లు అయిపోతుంది అందువల్ల దేశయంగంలో, బ్రహ్మాండమైన బలాలను ఒకమారి బలాల పనివాడితనంతో పనికిరాకుండా చేయవచ్చునన్న సిద్ధాంతాలు వ్యాప్తిలోకి వస్తున్నాయి అది నిజముగూడాను విమాన బలం ఎంత అని గాదు ఇప్పుడు కావలసింది దాని పనివాడితనం ఎంత అని

విమానబలశక్తి - దాని అర్థం అవకాశం, ప్రాభవం

"పరిశోధన ప్రయోగం, ఉత్పత్తి వ్యవస్థ వ్యూహ నిర్మాణం - ఇవి విమానబలాన్ని పెంపొందించడానికి మార్గాలైతే గ్రహింపచర్చ విమర్శ అందవా, వ్యూహ నిర్మాణ విషయమైన పూర్ణ ఇవన్నీ ఏతిబ్బలం యొక్క శక్తిని ఇనుమడింప చేసే విషయాలు అని క్లిఫెన్ టి పాసానీ ఎప్పుడో వ్రాశాడు ఇందువల్ల తేలుతున్న దేమ టే, విమానబల శక్తిగూడా జాతియొక్క శక్తిలో నిర్భేదంగా వున్న ఒకానొక భాగమేనని అది ఆ దేశం యొక్క విమానబలంపంపత్తిలో నిక్షిప్తమై వున్నదనిన్నీ

సూక్ష్మంగా అలోచిస్తే ఈ శక్తి ముఖ్యంగా మూడు విషయాలమీద ఆధారపడి వుంది (1) విమాన పరిక్రమ (2) విమాన వాణిజ్యం (3) విమానబలాలు వీటికి భాగాళిక పరిసితి జనాభా జాతీయ ప్రభుత్వ విధివిధానాలు గూడా తోడైతే ఇక చెప్పనవసరం లేదు

ఈ విమానబలశక్తికి ముఖ్య లక్షణాలు కదలిక దూసుకుపోయేతనం హఠాత్ విక్రమాం తిప్పించుకు రాగలడం త్వరగా దబ్బుతీయడంలో నేమి దెబ్బన తిట్టకోవడంలో నేమి ఇవన్నీ కనపడాలి ఈ శక్తిని మరోరకంగాగూడా వివరించవచ్చు అమరోవిధంగా ఇది సంచాలకము ఆగ్నేయము అయినశస్త్రం మూలబ్యాలను భేదించే శక్తిగ్గి ఇది

కాపట్లాంకోసమా వేళంలో ఈ బలశక్తి యొక్క లక్ష్యం ఏమిటో ఖచ్చితంగా వివరించడంజరిగింది జర్మనుల సైనికపారిశ్రామిక ఆర్థికసంపత్తిని నాశనంచేసి తిజ్వారాజ్యకర్మలు సైతికశక్తిని అదిమి పాయుధప్రతిఘటనకు వారిని పనికిరాకుండా చేయడానికివిమాన శక్తిని ఉపయోగించాలని అప్పుడునిశ్చయించారు ఆ నిశ్చయించడం ఈ లక్ష్యం నిర్వజ్యమూపం అయింది అది ఇది: శత్రు రాజ్యంయొక్క సర్వసంపత్తిని ఈ శక్తిసరిచేసి ప్రతిఘటనా